www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 29 జనవరి 2024





## నరసరావుపేట నుంచి పోటీ చేస్తా..

### మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్‌యాదవ్

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :** నెల్లూరు ఎంఎల్‌ఎ పి. అనిల్‌కుమార్‌యాదవ్ ఎట్టకేలకు నోరు విప్పారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సర్వరావుపేట పార్లమెంట్ లోకసభ స్థానం నుంచి వైసిపి తరుపున పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. సామాజిక బస్సుయాత్ర కార్యక్రమంలో బాగంగా గూడూరులో జరిగిన సభలో ఆయన ఈ మేరకు ప్రకటించారు. ఇప్పటి వరకు అసెంబ్లీలో పోరాటం చేశానని, పార్లమెంట్‌కు వెళ్లి చేస్తానని చెప్పారు. దీంతో అనిల్ నరసరావుపేట నుంచి పోటీ చేస్తారా లేదా అనే అనుమానాలను ఆయన తిప్పికొట్టారు. సిఎం మాట తనకు వేదవాక్కు అన్నట్లు నడుచు కుంటున్నారని ఆపార్టీ నేతలంటున్నారు.

పి అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి

# జగన్ మళ్లీ మోసాలతో ముందుకొస్తున్నారు..!

### 10 అసెంబ్లీ, రెండు ఎంపి స్థానాలు మావే.. - రా..కదలిరా సభలో చంద్రబాబునాయుడు

రా కదిలిరా.. సభకు హాజరైన జనం



సభలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ మోసపూరిత మాటలతో ముందుకు వస్తున్నారని ప్రజలు మరోసారి మోసపోవద్దని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. రా కదలిరా కార్యక్రమంలో భాగంగా నగరంలోని వేణుగోపాల్ స్వామి డిగ్రీ కాలేజ్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాటారు. వైసిసి వెంటిలైటర్‌పై ఉందని, మరో 72 రోజుల్లో ఆపార్టీ పని అయిపోతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ, రెండు ఎంపి స్థానాలు టిడిపి, జనసేన గెలుచుకుంటుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మోసాలను గుర్తించి, నెల్లూరు నుంచి ఆపార్టీలో వ్యతిరేకత వచ్చిందన్నారు. అందులో భాగంగానే ఆనం రామ నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బయటకు వచ్చారన్నారు. నెల్లూరు జిల్లాలోని ఎంఎల్‌లందరూ అవినీతి, అక్రమాల్లో మునిగి తేలుతున్నారని విమర్శించారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి సాధించాలంటే టిడిపి,జనసేన అధికారంలో రావాలన్నారు. ప్రజలంతా ఇదే కోరుకుంటున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి నాలుగన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. మళ్లీ మాయమాటలతో ప్రజల్లోకి వస్తున్నారన్నారు. తాను సిద్ధమంటూ సభ ఏర్పాటు చేశారని, రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలు జగన్‌పై యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ వల్ల రాష్ట్రంలో బాగపడ్డ ఒక్కరు లేరన్నారు. వ్యాపార వేత్తలు సైతం సొంత ప్రాంతాలు వదిలి వెళ్లిపోయారన్నారు. అమర్‌రాజా యాజ మాన్యాన్ని ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఎంపి గల్లా జయదేవ్ వైసిపి అరాచకాల వల్ల రాజకీయాల నుంచి బయటకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. టిడిపి, జనసేన అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో 20 క్షల ఉద్యోగులు కల్పిస్తా మన్నారు. నిరుద్యోగులకు భృతిగా నెలకి రూ 3 వేలు చెల్లిస్తామన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది అసెంబ్లీ, రెండు ఎంపి స్థానాలను తాము గెలుచుకుంటామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, ఆయన పుట్టకముందే తాను రాజకీయాలు చేశానన్నారు. కొందరు వ్యక్తులు తనను ఏదోదో మాట్లాడుతున్నారని, రాష్ట్రం కోసం, ప్రజల కోసం బరిస్తున్నానని తెలిపారు. సమయం వచ్చినప్పుడు ఎవ్వరినీ వదలనన్నారు. కనుపర్తిపాడు హెలిప్యాడ్‌లో దిగిన ఆయన నగరంలోని సభాస్థలం వద్దకు రాడానికి 45 నిమిషాలు పట్టంది. మధ్యాహ్నం 2 గంటల వరకు మండుడెండలో సభ నిర్వహించారు. ఈ సభలో టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి. నారాయణ, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు, , ఎంఎల్‌ఎలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు పాశం సునీల్‌కుమార్, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కంభం విజయరామిరెడ్డి, కురుగుండ్ల రామకృష్ణ, జనసేన నేత మనుక్రాంత్‌రెడ్డి, టిడిపి నేతలు పనబాక కృష్ణయ్య, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, పసు పులేటి సుధాకర్, ఆనం వెంకటరమణారెడ్డి, డాక్టర్ జెడ్ శివ ప్రసాద్, కందు కూరు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరు నాగేశ్వరరావు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

**టిడిపి నేతలతో బాబు భేటి**

రా.. కదలిరా సభ అనంతర టిడిపి ముఖ్య నేతలతో చంద్రబాబునాయుడు బస్సులో ప్రత్యేకంగా భేటి అయ్యారు.సమయం లేనందుకు ప్రతి ఒక్కరు పార్టీ విజయంకోసం పనిచేయాలని, సమయం ఎంతో ముఖ్యమని, ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ విజయం కోసం పనిచేయాలని చెప్పినట్లు తెలిసింది. జనసేన, టిడిపి కలిసి మెలిసి పనిచేయాలని, సమన్వయంతో ముందుకు పోవాలని చెప్పినట్లు తెలిసింది.

**మండుటెండలో టిడిపి సభ**

చంద్రబాబునాయుడు రా.. కదలిరా సభ మండుటెండలో సాగింది. ఉదయం 10 గంటలకు పార్లమెంట్ నియోజకర్గం నుంచి పెద్ద ఎత్తున వేణుగోపాల్ స్వామి కాలేజ్ వద్దకు తరలివచ్చారు. వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ పూర్తిగా నిలిచి పోయింది. చంద్రబాబునాయుడు కనుపర్తిపాడు హెలిప్యాడ్ నుంచి సభా స్థలికి చేరుకోడానికి 45 నిమిషాలకు సమయం పట్టింది. ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. బహిరంగ సభకు ఎలాంటి నీడ లేకపోవడంతో జనం మాడిపోయారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాగింది. సమావేశానికి హాజరైన ప్రజలు, మీడియాకు కనీస వసతులు కల్పించలేదు. నేతలంతా వేదికపై ఉండిపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ విజయవంతంగా సాగినా , నిర్వాహణపై ప్రజలు పెదవి విరిచారు.

చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జనసేన నేత మనుక్రాంత్‌రెడ్డి

### కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా

# విద్యుత్ చట్టాలు మార్పు

- సంస్కరణల పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం
- ఈపిఐ ఉపాధ్యక్షులు టి.జయశంకర్ విమర్శ
- ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త ఆందోళన
- జయప్రదం చేయాలని పిలుపు
- ఘనంగా 'యుఇసిడబ్ల్యుయు' రాష్ట్ర మహాసభ

**ప్రజాశక్తి-నెల్లూరు :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యుత్ చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్పు చేస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తోందని, ఆ ప్రయత్నాలను అడ్డుకొనేందుకు దేశంలోని కార్మిక సంఘాలను ఏకం చేసి ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహి స్తున్నట్లు ఈపిఐ ఉపాధ్యక్షులు టి. జయశంకర్ తెలిపారు. ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభ నిర్వహించారు. రాష్ట్ర 2వ మహాసభల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ జెండాను గౌరవాధ్యక్షులు డి. సూరిబాబు ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎలక్ట్రిసిటీ ఇంజినీర్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు టి జయశంకర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పని చేస్తున్న కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. 2003లో ఎలక్ట్రిసిటికి సంబంధించిన చట్టాన్ని అమలు చేసినప్పటి నుంచి కార్మికుల ప్రయోజనాలు ప్రమాదంలో పడ్డాయన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం 2015, 2016, 2023లో ఆ చట్టానికి మార్పులు చేర్పులు తీసుకొచ్చి విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులను కాలరాసేందుకు కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజా సేవా చేయాల్సిన ప్రభుత్వాలు పన్ను వసూలు చేసుకోవడానికే పరిమితం అయ్యాయన్నారు. రవాణా, రైల్వే, భీమా, పరిశ్రమలు ఇలా అన్నీ ప్రయివేటీకరణ చేస్తుందన్నారు. ఈ దుర్మార్గపు ఆలోచనల వెనుక ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ఉందన్నారు.

మహాసభలో పాల్గొన్న ఉద్యోగులు

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు మాట్లా డుతూ సిఐటియు చరిత్రను ఏ ఒక్క వ్యక్తో, లేకపోతే ఇద్దరు , ముగ్గురు వ్యక్తులు సృష్టించినది కాదని, అందరి సమిష్టి కృషి ఫలితంగా ఏర్పడిం దన్నారు. విద్యుత్ సంస్థ సంఘం స్థాపించిన నాటి నుంచి యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ కావచ్చు.. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ కావచ్చు ఇదిఅంతా సమిష్టి కృషే తప్ప ఏ ఒక్క వ్యక్తిదో కాదన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలున్నాయని,అనేక మంది సిఐటియు ఉద్యమంలో ఉద్యోగాలు సైతం కోల్పోయారన్నారు. తిరిగి పోరాటం చేయడం ద్వారా కోల్పోయిన ఉద్యోగాలను తిరిగి సాధిం చుకున్న పరిస్థితి ఉందన్నారు. విద్యుత్‌రంగంలో ఉద్యమాన్ని నిర్మించిన నాయకులు, సిఐటియు రాష్ట్ర నాయకులు శ్రీహరి అని గుర్తు చేశారు. మహాసభల్లో పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. మహాసభకు చైర్మన్‌గా ఏపి ట్రాన్స్‌కో రిటైర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీమన్నారాయణ వ్యవహరించారు. రాష్ట్ర నాయకులు ఏ.వి.శేషారెడ్డి,సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్‌కె.ముజఫర్ అహ్మద్, సిఐటియు కార్యదర్శి కె. ఉమామహేశ్వరావు,శ్రీనివాసులు, అనీల్‌కుమార్, యుఇసిడబ్ల్యుయు రాష్ట్ర గౌరవాధ్యక్షులు డి.సూరిబాబు సిఐటియు అధ్యక్షులు టి.వి.వి .ప్రసాద్ ప్రసంగించారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

**యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక**

స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభ కార్యక్రమంలో చివరగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ గౌర వాధ్యక్షులుగా డి.సూరిబాబు, అధ్యక్షులుగా జె.రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.సుమన్, ప్రధాన కార్యదర్శిగా ఎ.వి.నాగేశ్వరరావు, కోశాధికారిగా విజయరావులను ఎంపిక చేశారు. ఆఫీస్ బేరర్స్‌గా కె.శ్రీనివాసులు, కె. సుబ్రహ్మణ్యంరాజు, పి.అనిల్, నాగరాజు, కామేష్, కుమార్, ఆరోగ్యదాసు, రమణ, బాస్కర్ , కమిటీ సభ్యులుగా జి.మహేష్, నారాయణ, ఆరీఫ్; రవికుమార్, టి.రాజమోహన్, నాగరాజు, అనిల్ , ఆదిశేష్యయ్య, జి.శ్రీనివాసులను ఎన్నికయ్యారు. అనంతరం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నుంచి ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ వరకు విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించారు.

## జిఒలు విడుదల చేయాలి

### ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

**ప్రజాశక్తి-నెల్లూరు :** మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటం సందర్భంగా జరిగిన ఒప్పందాల జిఒలను వెంటనే విడుదల చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్, రామచంద్రారెడ్డి భవన్లో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సి పల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 26 నుంచి 16 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ కార్మికుల సంఘాల మధ్య ఒప్పందాలు కుదిరాయన్నారు. వాటికి సంబంధించిన జిఒలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21,000, జీతాలు, డ్రైవర్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మలేరియా పార్కుల్లో పనిచేసే కార్మికులకు 24500 జీతాలు, సమ్మె కాలపు జీతము, సంక్షేమ పథకాలు అమలు చేసే దానికి సంబంధించిన తదితర జీవో లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామాక్షమ్మ, కె. పెంచల నరసయ్య, నగర అధ్యక్ష, కార్యదర్శులు సునీల్, అశోక్, ఇంజనీరింగ్ విభాగం నాయకులు బాలు, శీను, కొండమ్మ, సలోమి, లోకేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె ఉమామహేశ్వరరావు

## క్రీడాకారులకు అభినందనలు

**ప్రజాశక్తి-కందుకూరు :**నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి క్యాడెట్ జూనియర్ , సీనియర్ బాలికల క్యాడెట్ ,జూనియర్, సీనియర్ బాలికల తైక్వాండో పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు పథకాలు సాధించారు.2 బంగారు పథకాలు ,2 సిల్వర్ పథకాలు ,5 కాంస్య పథకాలు సాధించారు.పథకాలు సాధించిన క్రీడా కారులు వచ్చే నెలలో పాండిచ్చేరిలో జరగబోవు బాలికల ఖేలో ఇండియా గేమ్స్ నందు పాల్గొంటారని నెల్లూరు జిల్లా కార్యదర్శి పి.అఖిల్ తెలియజేశారు.పథకాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర ఉపాధ్యక్షులు మాస్టర్ ఎస్.కె అబ్దుల్ సలాం, జిల్లా అధ్యక్షులు వి.మనీషా ముఖేష్ అభినందించారు. ఇనస్ట్రక్టర్‌గా ఎస్కే.షాహిద్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాశక్తి -పాదలకూరు :** వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పొదలకూరుడిఎస్ఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1990 -91 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత ఆదివారం మండల కేంద్రంలోని పీ.వీ.ఎన్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఉల్లాసం జోసఫ్ ,రేపూరు చైతన్య క్రిష్ణమూర్తి ,సయ్యద్ అబ్దుల్ రహీమ్ ,సన్నిబోయిన సిద్ధయ్య, గంగినేని విజయలక్ష్మి , షేక్ అహ్మద్ బాషా , ఉప్పలపాటి మస్తానయ్యలను సన్మానించారు. ముఖ్యఅతిథిగా డిఎస్ఆర్ బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే. సనత్ కుమార్ ఉన్నారు.

## చంద్రబాబుకు 'ఇంటూరి' స్వాగతం

**ప్రజాశక్తి-కందుకూరు :**టిడిపి పిలుస్తోంది. రా.... కదలిరా !! కార్యక్రమంలో భాగంగా ఆదివారం నెల్లూరులోని ఎస్‌విజిఎస్ గ్రౌండ్స్ లో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభ జరిగింది. నెల్లూరు జిల్లాలోని టిడిపి సీనియర్ నాయకులు, ఎం ఎల్‌ఎలు సహచర నియో జకవర్గ ఇన్ ఛార్జులతో కలిసి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. నాగేశ్వరరావు చంద్రబాబు నాయుడుకు బొకేతో స్వాగతం పలికారు.

## బాలికపై అత్యాచారయత్నం

**ప్రజాశక్తి - లింగసముద్రం :** మానసిక వికలాంగురాలైన బాలికపై ఓవ్యక్తి అత్యాచారయత్నం చేసిన సంఘటన లింగసముద్రంలో ఆదివారం జరిగిది. గుడ్లూరు సిఐ వివరాలు మేరకు లింగసముద్రంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి మానిక వికలాంగురాలు అయిన బాలికకు మాయమాటలు చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి అత్యా చారానికి యత్నించాడు. ఆ బాలిక అక్కడ నుంచి తప్పించుకొని తల్లి వద్దకు వెళ్లి విషయం చెప్పడంతో విషయం బయటకు వచ్చింది.దీంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# 2019 ఫలితాలే పునరావృతం అవుతాయి..

### చంద్రబాబు సభకు స్పందన లేదు - మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

రాష్ట్రంలో 2019 ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతాయని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు నగరంలో చంద్రబాబు బహిరంగ సభ జనం లేక వెలవెలపోయిందన్నారు. చంద్రబాబు గ్రాఫ్ పడిపోయిందని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయుడు వల్లే టిడిపి బలహీన పడి పోతుందన్నారు. లోకేష్ రెడ్‌బుక్‌లో ముందు చంద్రబాబు పేరు రాయాలన్నారు. సమావేశానికి ఐదు వేల కుర్చీలేశారని, అవి పూర్తిగా నిండలేదన్నారు. చంద్రబాబు నాయుడకు దమ్ముంటే వ్యవసాయ రంగంపై చర్చకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఎన్ని సార్లు సవాల్ విసిరినా ఆయన స్పందించడం లేదన్నారు. విత్తనాల కోసం రైతులు గంటల మేర నిలబడితే...వారిపై లాఠీఛార్జీ చేయించిన ఘనత టిడిపిదేన్నారు. తుపాన్ వల్ల నష్టం జరిగిన వెంటనే రైతులకు విత్తనాలను అందుబాటులో ఉంచామన్నారు. రైతులకు ఉచిత పంటల బీమాను ఇస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ధాన్యం కొనుగోలు చేయలేదన్నారు. రైతులు గిట్టుబాటు ధర కంటే 20 శాతం అదనంగా అమ్ముకున్నారన్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రకతి వైపరీత్యాలతో పంట దెబ్బతింటే... అదే సీజన్‌లో పరిహారం ఇస్తున్నామన్నారు. విద్యుత్ రంగంలో డిస్కమ్‌లను ఆర్థికంగా నిర్వీర్యం చేస్తే...జగన్ దానిని బలోపేతం చేశారన్నారు. ఆక్వా రైతుల గురించి చంద్రబాబు మాట్లాడటం సిగ్గు చేటన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

# వెంకటస్వామికి సిపిఎం నివాళి

### కెల్లంపల్లిలో అంత్యక్రియలు - హాజరైన ప్రకాశం, నెల్లూరు జిల్లాల నాయకులు

**ప్రజాశక్తి-కందుకూరు :** సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తండ్రి వంకాయలపాటి వెంకటస్వామి (95) శనివారం రాత్రి హైద రాబాద్‌లో మృతి చెందారు. ఆదివారం ఆయన స్వగ్రామమైన ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం కెళ్లంపల్లిలో అంత్యక్రియలు జరిగాయి.సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, ముర్రాజుకోటయ్య, జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు ఎస్కే మస్తాన్ బి, పి సూర్యనారాయణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ కందుకూరు నేతలు జి వెంకటేశ్వర్లు, జి వి బి కుమార్, నెల్లూరు నగర నాయకులు సూరి బాబు, మూలం ప్రసాద్ తదితరులు వెంకటస్వామి అంత్యక్రియల్లో పాల్గొని నివాళి అర్పించారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ము ప్పరా జు కోటయ్య మాట్లాడుతూ వెంకట స్వామి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యులు గా ఉంటూ, గ్రామాభివృద్ధికి కృషి చేశారన్నారు. నెల్లూరు డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్య శాలలో ఆర్‌ఎంపి లో శిక్షణ పొంది, కె ల్లంపల్లి లో వైద్య సేవలు అందించారన్నారు. గ్రామ సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కోసం మధ్యలోనే సర్పంచ్ పదవికి రాజీనామా చేసి, తన నిజాయితీని నిరూపిం చుకున్నారన్నారు. పారదర్శకత, జవాబు దారీతనం, మహిళల పట్ల గౌరవం ఉండే వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. ఆయన హేతువాదిగా ఉన్నప్పటికీ, గ్రామంలో దేవాలయాల దగ్గర జరిగే ఉచిత భోజనానికి, మొదటి చందా ఇచ్చి సహకరించేవారన్నారు. ఆయన మరణం సిపిఎంకు, గ్రామ ప్రజలకు తీరని లోటని నాయకులు కొనియాడారు. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిపిఎం కందుకూరు నియోజకవర్గం ఎస్ఎగౌస్, డాక్టర్ మువ్వా కొండయ్య, డి రామమూర్తి, ఎస్.కె మున్వర్ సుల్తాన్, నూతల పా టి వెంకటేశ్వర్లు హైకోర్టు అడ్వకేట్ కష్ణమూర్తి తదితరులు వెంకటస్వామి మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

వెంకటస్వామి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా నాయకులు

## డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి : డివైఎఫ్‌ఐ

**ప్రజాశక్తి-నెల్లూరు**

ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే తక్షణమే ఖాళీగా ఉన్న 26 వేల టీచర్ పోస్టులను భర్తి చేసేందుకు డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డివైఎఫ్‌ఐ నగర కార్యదర్శి నరసింహా డిమాండ్ చేశారు. ఆదివారం నగర్ నియోజకవర్గంలో వాడ వాడల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరసింహ మాట్లాడుతూ దేవంలోనే అతిపెద్ద యువజన సంఘం డివైఎఫ్‌ఐ అన్నారు. డివైఎఫ్‌ఐ నిత్యం నిరుద్యోగ సమస్యలపై ప్రజలు ఎదుర్కొండే సమస్యలపై నిత్యం పోరాటాలు చేసుందన్నారు. ధర్నాచౌక్ వద్ద 27వ తేదీ నుంచి 36 గంటలు నిరాహార దీక్షలుచేశామన్నారు. ఈ ఆందోళనలో అధిక సంఖ్యలో నిరుద్యోగులు హాజరై య్యారన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేసి రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగ అభ్యర్థులు అందరూ కూడా వాళ్ళ తమ గ్రామాల్లో వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర నాయకులు తిరుపతి, జగదీష్ ,శేఖర్, కర్తం బాబు, సురేష్, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం చేర్పిస్తున్న డివైఎఫ్‌ఐ నాయకులు

## కంటైనర్ టెర్మినల్‌ను మూసివేయడం లేదు..!

### పోర్టు సిఇఒ జిజెరావు వెల్లడి

**ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :**ఆదాని కష్ణపట్నం పోర్ట లిమిటెడ్ కంటైనర్ కార్యకలాపాలను మూసి వేయడం లేదని పోర్టు సిఇఒ జిజెరావు తెలిపారు. ఆదివారం పోర్టులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను కట్టుపల్లి పోర్టుకు మారుస్తున్నట్లు ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలను ఆయన ఖండించారు. ఆదాని ఓడరేవులు మరియు ప్రత్యేక ఆర్థిక మండలి గత కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన వద్ధి సాధిస్తున్నాయని ఆయన తెలిపారు అదాని కష్ణపట్నం పోర్టు వద్ధి బాటలో తన వ్యాపారాన్ని క్రమంగా పెంచుకుంటూ ఉందన్నారు. తమ కంటైనర్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని, రానున్న కాలంలో వాటిని మరింత బలోపేతం చేస్తామన్నారు. అదాని కష్ణపట్నం పోర్టు అదాని గ్రూపులో చాలా ప్రధానమైన పోర్టు అని ప్రతి ఏడాది తన కార్యకలాపాలను విస్తరించడంతోపాటు మరింత బలోపేతం చేయడం నిరంతరం దష్టి సారిస్తున్నట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులోనూ కష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదాని గ్రూపులో ఉద్యోగుల ద్వారా నడిచే సంస్థని అందువల్ల ఉద్యోగులను తొలగించడం సమస్య ఉత్పన్నం కాదని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం మోడల్లో భాగంగా తాము ప్రభుత్వానికి ఆదాయ వాటాను క్రమం తప్పకు

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉదయగిరి – ఆత్మకూరు నియోజకవర్గం కలుపుతూ ఆదివారం అతిముఖ్యమైన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పరిశీలకులు మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆత్మకూరు సమీపంలో నెల్లూరుపాలెం వద్ద ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి రోడ్డునిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కార్యకర్తలను స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గం కలుపుతూ ఆత్మకూరు నుండి విజమూరు వరకు ఉన్న రోడ్డును సుమారు రూ.9కోట్ల నిధులతో నిర్మించేందుకు ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే తమ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు కావలసిన ఎన్నో అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను చేపట్టినట్లు అందులో భాగంగానే వారి అవసరాలను తెలుసుకుంటూ తమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఉదయగిరి వైసిపి ఇన్‌ఛార్జి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలోపే ఈ రోడ్డును నిర్మించేందుకు పూర్తి సలహాలు వేగవంతంగా చేస్తున్నామని, త్వరగా రోడ్డు నిర్మించి రెండు నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గం చెందిన వైసిపి నేతలు, రోడ్డు భవనాల శాఖ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఎంపిపిలు కేత వేణుగోపాల్ రెడ్డి, బోయళ్ల పద్మజా రెడ్డి, గణపం బాలకృష్ణారెడ్డి, జెడ్‌పిటిసిలు పీర్ల పార్థసారథి, పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, లక్ష్మీకాంతమ్మ, నెల్లూరుపాలెం వార్డ్ కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్య నాయుడు, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, తదితరులున్నారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

## పెంచలయ్య మృతితో తీరని లోటు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలో సీనియర్ నాయకులు తుపిరి పెంచలయ్య లేని లోటు ఎవరు తీర్చలేనిదని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల హార్ట్ ఎటాక్‌తో మరణించిన వైసిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ తుపిరి పెంచలయ్య సంతాప సభ ఆదివారం బోగోలు సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బోగోలు మండలంలో వైసిపి గెలుపు కోసం ఆయన చేసిన సేవలు మరువలేనియని, మండలంలో ప్రతిఒక్క కార్యకర్తను కలుపుకొని పోయి పార్టీ గెలుపునకు కృషిచేసిన మంచి వ్యక్తి పెంచలయ్య అని, ఆయన లేని లోటు పార్టీకి, కుటుంబ సభ్యులకు తీర్చలేనిదని,వారి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సీనియర్ నాయకులు రమణయ్య, డేవిడ్ పాల్, మేకల శ్రీను, ఏకే సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, మల్లారెడ్డి, సురేష్ గౌడ్, రాయి వినోద్ యాదవ్, శేఖర్ యాదవ్, ఉదయ్ కుమార్, నాయబ్ రసూల్, చిన్ని, జనార్దన్ రెడ్డి, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-కావలి** : స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కావలి డివిజన్‌లోని రెవెన్యూ రిటైరీ గౌరవ సభ్యులు సమావేశమై "కావలి డివిజన్ రెవెన్యూ రిటైరీ అసోసియేషన్" కార్యాచరణ నిమిత్తం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొగల్ సిరాజ్ అహ్మద్ బేగ్(ఉపతహశీల్దారు), ప్రధానకార్యదర్శిగా ఎం.సుబ్రమణ్యం (ఉపతహశీల్దారు), కోశాధికారిగా సూరిశెట్టి నాగేశ్వరరావు (విశ్రాంత తహశీలుదారు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన బైక్

- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి-కొడవలూరు** : బైక్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని టపాతోపు వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు .. నార్త్ రాజుపాలెంకు చెందిన షేక్ ముజాఉద్దీన్ (34) వృత్తి రీత్యా సెంట్రింగ్ పనిచేస్తారు. మండలంలోని యల్లయపాలెంకు చెందిన షేక్ జాఫర్ బేల్దారి పని చేస్తారు. వీరిద్దరూ వృత్తి రీత్యా బాగా పరిచయస్తులు ఈ క్రమంలోనే ఓ పని విషయమైనా మాట్లాడుకునేందుకు ఇద్దరు కలిసి కొడవలూరు వైపు బైక్‌లో శనివారం రాత్రి బయలుదేరారు బైక్‌ను ముజుఉద్దీన్ నడుపుతుండగా వెనుక సీట్లో జాఫర్ ఉన్నారు. టపాతోపు అండర్ బ్రిడ్జి నుంచి కొడవలూరు వైపు వెళ్లండగా టపా తోపు దాటగానే బైక్ అదుపుతప్పి ఈస్టర్న్ ఛానల్ ముందు రోడ్డుకు ఎడమవైపునున్న సాగునీటి కాలువలోకి దూసుకెళ్లింది. బాగా లోతుగా ఉన్న కాలువలోకి దూసుకెళ్లడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి 108కి సమాచారం అందించారు. 108 అంబులెన్స్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఇద్దరినీ నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ముజాఉద్దీన్ మృతి చెందారు. గాయపడ్డ జాఫర్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు ఎఎస్ఐ గంధం ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామాక్షితాయి సేవలో సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-కొడవలూరు



బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో ది పల్లవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కొడవలూరు సుబ్బారెడ్డి ఆదివారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తదుపరి నూతనముగా వారి సహకారంతో నిర్మాణం అవుతున్న అన్నదానం భవనంను పరిశీలించారు. ఫిబ్రవరి 2వ తేదీన భవనం ప్రారంభించడానికి ఏర్పాట్లపై దేవస్థాన చైర్మన్ శ్రీ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడుతో చర్చించారు. అనంతరం దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దాతలకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రం, కుంకుమ, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేదపండితులు దాతలకు వేదాశీర్వచనం అందజేశారు.

## ముగ్గుల పోటీలు



**ప్రజాశక్తి-కావలి** : 29వ వార్డులో ఉన్న బాపూజీ నగర్‌లో ఉన్న మున్సిపల్ గ్రౌండ్ కొంత భాగాన్ని మహిళా ప్రాంగణంగా ఆధునికీకరణ చేసుకొని మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మిమ్మను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలగా నిలిచిన మహిళలకు ఆదిలక్ష్మిమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మిమ్మ మాట్లాడుతూ కావలి నియోజక అభివృద్ధికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో కావలి బిడ్డ అయిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి అందరూ ఆశీస్సులు అందించి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి, వార్డ్ ఇన్‌ఛార్జి పెనుమల్లి అశోక్, వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంద్ జయప్రదానికి పిలుపు

### జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 16వ తేదీన జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం వ్యకాసం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు అధ్యక్షతన డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్‌లో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అటు కేంద్ర ప్రభుత్వం గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ దేశానికి అన్నం పెడుతున్న వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ రంగంలో ఉన్న రైతులు వ్యవసాయ కార్మికులను తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టి, బడాపారిశ్రామిక వ్యక్తులకు కార్పొరేటర్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా విధానాల అవలంభిస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదల కోసం వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు కొరత పెట్టి నిర్వీర్యం చేయడానికి పూనుకుందని తెలియజేశారు. గ్రామీణ పేదలకు వ్యవసాయంలో పనులు లేక వలస బాట పట్టినారని, అలాగే రైతులకు పండించిన పంటకి గిట్టుబాటు ధరలు లేక రైతులు వ్యవసాయాన్ని వదిలేసే పరిస్థితి వచ్చిందన్నారు. పండించిన పంటకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం తెస్తానని మూడేళ్లు గడిచిన ఇప్పటివరకు ఆ ఊసే లేదని తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీ చట్టం తేవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని తెచ్చి నిరుపేదల భూములు కొట్టేయడానికి చట్టం తెచ్చారని దుయ్యబట్టారు.

మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

పేదల భూములు కాజేసే ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, పి.దేవ కుమారి, జిల్లా కమిటీ సభ్యులు పెద్దబ్బయ్య, నాగమ్మ, హజరత్తమ్మ, విజయ్ కుమార్, నక్క రాధ య్య, మల్లికార్జున, కాల్రిరెడ్డి రవణమ్మ, మధు, మోడెగుంట రామచంద్రయ్య, దేవదానం, బీసీ భాస్కర్, ఆశాది మల్లమ్మ, మహబూబ్ బాషా, తాటిపోయిన మస్తానయ్య, వడ్లపూడి నరసయ్య, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును చేపడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

## డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు

**ప్రజాశక్తి-నెల్లూరు** : "డివైఎఫ్ఐ ఒక్కరోజు సభ్యత్వం నమోదు" కార్యక్రమంలో భాగంగా ఆదివారం నెల్లూరు నగర కమిటీ పిలుపుమేరకు 11వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్ పలుప్రాంతాల్లో నాయకులు నిర్వహించారు. సభ్యత్వం 800 వందలు నమోదు చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కర్తం.బాబు, సాయిగణేష్, కత్తి.చిన్న, హర్ష మధు, వినయ్, బాబీ, మాజీ డివైఎఫ్ఐ నాయకులు పి.సూర్యనారాయణ, టి.నారాయణ, ఆవుల.పెంచలయ్య, పసులుపులేటి. మల్లికార్జున, పి.సురేష్, నాగరాజు, తదితరులున్నారు.

మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

## కావలి కాలువ పరిశీలన

ప్రజాశక్తి-సంగం

సంగంలోని కావలి కాలువను ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సందర్శించారు. జలదంకి మండల రైతుల సాగునీరు పెంపు విషయంపై స్థానిక ఇరిగేషన్ అధికారులతో చర్చించారు.అనంతరం ఇరిగేషన్ ఎస్ఇ, ఇఇతో ఫోన్‌లో మాట్లాడారు. తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న జలదంకి మండల రైతులకు సాగునీరు పెంచాలని ఆయన అధికారులను కోరారు. స్పందించిన ఇరిగేషన్ అధికారులు రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే రేపటినుండి సాగునీటి విడుదల పెంచుతామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఎకరా కూడా ఎండకుండా సాగు నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి న్యాయాదుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టానికి వ్యతిరేకంగా కందుకూరు న్యాయాదుల సంఘం ఆధ్వర్యంలో 25వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు న్యాయవాదులు విధులు బహిష్కరించడమే కాకుండా, 29వ తేదీ నుండి 7వ తేదీ వరకు కందుకూరు న్యాయవాదుల భవనం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు న్యాయవాదుల సంఘం తెలియజేసింది. కందుకూరు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజలు మద్దతు తెలపాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం.మల్లికార్జునరావు ప్రకటనలో కోరారు. అదేవిధంగా కక్షిదారులు కూడా ఈ నిరసన కార్యక్రమానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు.

## విఆర్‌కు కందుకూరు పట్టణ ఎస్ఐ హనీఫ్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ పోలీస్ స్టేషనులో పని చేసిన సబ్‌ఇన్స్పెక్టర్ హనీఫ్ అకస్మాత్తుగా ఆదివారం సాయంత్రం విఆర్‌కు వెళ్లాడు. నూతన ఎస్ఐగా నెల్లూరు దిశా స్టేషను నుండి ఆనంద్ భాస్కర్ కందుకూరుకు బదిలీపై వస్తున్నారు. అవినీతి అక్రమాల కారణంగానే ఎస్ఐపై బదిలీ వేటు పడిందని ఆరోపణలు వస్తున్నాయి.

# ఐఎంఎ 18వ సైన్స్ క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-కావలి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) కావలి శాఖ తమ ప్రతిష్టాత్మక సైన్స్ క్విజ్ పోటీలను (18వసారి) కావలి పట్టణం పాతఊరులోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ క్విజ్‌లో 26 పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతులలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. క్విజ్ కార్యక్రమానికి ముందుగా జరిగిన సభా కార్యక్రమంలో ఐ.ఎం.ఎ. గౌరవ సలహాదారుడు, సైన్స్ క్విజ్ జీవప్రదాత, డాక్టర్ బెజవాడ.రవికుమార్ క్విజ్ పూర్వాపరాలను తీరుతెన్నులను వివరించారు. కార్యక్రమంలో ఐ.ఎం.ఎ. కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ వి.గోపీకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ పి శివప్రసాద్, సైన్స్ క్విజ్ ఆర్గనైజర్స్ డాక్టర్ కె.గంగాధర్ రెడ్డి, డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబులతో బాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన బి.శ్రీదేవిని ఘనంగా సత్కరించారు. మ్యాథ్స్ టీచర్ మహేష్ తన ప్రాస కవితలతో విద్యార్థులను, సబికులను అలరించి ఉత్సాహపరిచారు. శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.లుకోథర్, డైరెక్టర్స్ శ్రీకర్ల.వెంకయ్య, ఎన్.మధుసూదన రావు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, సెక్రటరీ గాదిరెడ్డి.హరినాథ్, జె.వి.వి. జిల్లా నాయకులు పాపిశెట్టి.జానకిరామ్ తమ అమూల్యమైన సహాయ సహకారాలను అందించారు.

శ్రీదేవిని సన్మానిస్తున్న దృశ్యం

# జీవితంలో క్రీడలు అవసరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

క్రీడలతో జీవిత పాఠాలు ముడిపడి ఉన్నాయని మాజీ మేయర్, నెల్లూరు టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం పల్లిపాడు జిల్లాపరిషత్ ఉన్నాత పాఠశాల మైదానంలో బసవ రామతారకం మెమోరియల్ కమిటీ చైర్మన్ జాన గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ నందమూరి బసవరామ తారకం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. అనంతరం బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి సాధించిన ఎన్ఎస్ఆర్‌పిసి డేవిస్‌పేట జట్టుకు, ద్వితీయ బహుమతి సాధించిన పల్లిపాడు సిసి విజేతలకు బహుమతిలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా నందమూరి కుటుంబంపై అభిమానంతో నిర్విరామంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న జాన గిరిబాబును ప్రత్యకంగా అభినందించారు. క్రీడలు యువతను చెడు దారి వైపు మరలకుండా దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మంచికంటి సుధాకర్, కుడుముల చిరంజీవి, మధుబాబు, పొత్తూరు శైలజ, బ్రహ్మయ్య, పిఇటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి అందజేస్తున్న అబ్దుల్‌అజీజ్

మాట్లాడుతున్న అన్నపురెడ్డి పెదవెంకటరెడ్డి

## 'మంచి మాట' కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తెలుగు భారతి సేవాసమితి అధ్వర్యంలో ప్రతినెల "మంచి మాట" కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని మేధా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా అన్నపురెడ్డి పెద వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు సోవరపు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి ఎ పి వెంకటరెడ్డి, గౌరవాధ్యక్షులు గోవింద రెడ్డి, తెలుగు భారతి సేవాసమితి ప్రతినిధులు ఎస్ వి చలమయ్య, ఎస్ వి రమణయ్య, కె వి శేషారెడ్డి, ఒమ్మిన సుబ్రమణ్యం, కె వి శేషారెడ్డి, వెలిశెట్టి నారాయణ రావు, కొల్లా వెంకటేశ్వర్లు, జి.రామిరెడ్డి, నరసింహా రెడ్డి, రామయ్య స్వామి, కలిశెట్టి రవీంద్ర కుమార్, ఓంకారము శ్రీనివాస రాజు, వెంకురెడ్డి, వెంకయ్య, తేజ, సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'రా.. కదలిరా..' సభకు తరలిన నాయకులు

వరికుంటపాడులో..

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలం నుండి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పలు గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం నెల్లూరులోని ఎన్‌టిఆర్ నగర్‌లో జరుగుతున్న రా కదిలి రా సభకు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, తెలుగు యువత లక్ష్మీనారాయణ, నాదెండ్ల రాజు, పోక మహేష్, శ్రీకాంత్ యాదవ్, పేరం సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జానీబాయ్, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారామపురంలో..

ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదివారం నెల్లూరు సిటీలో నిర్వహించిన రా.. కదలిరా... భారీ బహిరంగ సభకు ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ, టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని రామారావు ఆదేశాల మేరకు మండల టిడిపి సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాసులు పిలుపు మేరకు మండలం నుండి టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. సుమారు 50 వాహనాల్లో 500 మంది టిడిపి కార్యకర్తలు నాయకులు వెళ్లారు. మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, మండల సీనియర్ నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, వెంగలసెట్టి వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, యువ నాయకులు ఆలూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరులో జరగనున్న రా కదలిరా సభకు ఉదయగిరి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా ఆదివారం తరలివెళ్లారు. ముందుగా మండల కన్వీనర్ బయన్న అధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద మండల టిడిపి నాయకులు జెండా ఊపి భారీగా వాహనాలతో ర్యాలీగా నెల్లూరు తరలి వెళ్లారు. 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు నగరంలో జరగబోతున్న రా కదలిరా సభను విజయవంతం చేయడానికి ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఆదివారం పెద్దఎత్తున అభయాంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని అక్కడ నుండి బయలుదేరారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, యువ నాయకులు పిరికిటి వెంకటేశ్వర్లు నాయుడు, దాసరి మధుసూదన్ రావు, గోరి షబ్బీర్, వాలేటి శేషారెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో చెంచలబాబు

## బాబుకు వీడ్కోలు పలికిన చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి

రా కదలిరా బహిరంగ సభ విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం హెలీప్యాడ్ వద్ద ఆయనకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి చెంచలబాబు యాదవ్, టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, మాజీ మండల అధ్యక్షుడు రవీంద్రబాబు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి రాక్షస పాలనతో విసుగు చెందిన ప్రజలు చంద్రబాబు సభకు భారీగా తరలిరావడం వైసిపి రాక్షస పాలనకు నిదర్శనమని తెలుస్తుందన్నారు. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండల కన్వీనర్ చింతనబోయిన బయన్నతో చంద్రబాబుకు సన్మానం చేశారు.

# యువతలో పోటీతత్వం రావాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

యువతకు గెలుపొందాలనే పోటీతత్వం చాలా అవసరం అని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బోగోలు మండలం విశ్వనాథరావుపేట సిక్సర్స్ క్రీడా మైదానంలో మండల స్థాయి చెడుగుడు, క్రికెట్ నిర్వహించగా చెడుగుడు ఆటకు 18 టీములు పాల్గొనగా మొదటి విజేతగా ఫ్రెండ్స్ క్లబ్ రూ.10,116, రెండో విజేతగా ఎస్‌జివి కండ్రిక రూ.5,516, మూడో విజేతగా ఉమామహేశ్వరపురం రూ.3,116. గెలుపొందారు. క్రికెట్ 18 టీములు పాల్గొనగా మొదటి విజేతగా ఫ్రెండ్స్ క్లబ్ రూ.20వేలు, రెండో బహుమతిగా ఉమామహేశ్వరపురం రూ.10వేలు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు పసుపులేటి సుధాకర్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిట్రగుంటలో సంక్రాంతి పండుగకు, గణతంత్ర దినోత్సవం సమయంలో యువతకు ,పిల్లలకు క్రీడలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, మండల స్థాయిలో ఫ్రెండ్స్ క్లబ్ వారు నిర్వహించిన చెడుగుడు, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాశం సాయిమనోజ్, సాతుపాటి రాహుల్, రాజశేఖర్, ఫ్రెండ్స్ క్లబ్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పసుపులేటి సుధాకర్

**గ్రామ పంచాయతీ కార్యాలయము, వరిగొండ**

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం.01/2024 తేది: 27-01-2024

ఇందు